## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది.27-12-2017.

## పత్రికా ఖండన

### గౌరవనీయులైన సాక్షి దిన పత్రిక ఎడిటర్ గారికి !

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చేపట్టిన ప్రదర్శనను నున్న పోలీసులు అడ్డుకున్నారని, ఈ కార్యక్రమాన్ని అపేందుకు ఒక ప్రజా ప్రతినిధి పోలీసులపై వత్తిడి తీసుకువచ్చాడని ఒక దిన పత్రికలో ప్రచురించిన నిరాధారమైన వార్తను ఖండిస్తున్నాము.

ప్రజా స్వామ్యబద్దంగా, చట్టపరంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండే కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలకు పోలీసు శాఖ ఎప్పుడూ పూర్తి సహకారం అందిస్తుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యవ్యవస్థ అయిన భారతదేశంలో ప్రతి వ్యక్తి తమ భావాలను స్వేచ్చగా వ్యక్తం చేయడానికి ఎవ్వరికి ఎటువంటి అభ్యంతం ఉండదు. కాని శాంతి భద్రతలకు విఘాతం కలిగి, సామాన్య జనజీవనం అస్థవ్యస్థం అయ్యే పరిస్థితులు ఏర్పడే ఆస్కారం ఉన్న సందర్భాల్లో పోలీసు శాఖ చట్ట ప్రకారం వ్యవహరిస్తుంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జండా వందన కార్యక్రమంలో భాగంగా ప్రతి పౌరుడు దేశభక్తిని నిరభ్యరంతంగా చాటుకోవచ్చు. దానికి కొన్ని విధి విధానాలు ఉన్నాయి. కాని వారి చర్యలు సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉండకూడదు.

ఏ విధమైన ముందస్తు అనుమతులు లేకుండా అప్పటికప్పుడు రోడ్లపై నిర్వహించే కార్యక్రమాల కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బందులకు గురవుతారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ది.26.1.18న ఒక నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో కొందరు అకస్మాత్తుగా రోడ్డుపై చేపట్టిన ప్రదర్శన ప్రజలకు ఇబ్బంది కలిగించేదిగా ఉండటంవలన ఆపడం జరిగింది.

ఒక వర్గానికి చెందిన నేత తన సొంత స్వప్రయోజనాల కోసం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా జన జీవనానికి అంటంకం కలిగించేందుకు ప్రయత్నించడం జరిగింది. కావున అక్కడ జరుగుతున్న పరిస్థితులు మరియు పరిణామాలను దృష్టిలో ఉంచుకుని దీనిని సాకుగా తీసుకుని మరొకొందరు వ్యక్తులు రోడ్లపై ఈ తరహా కార్యక్రమాలు చేపట్టకుండా ఉండేందుకు పోలీసులు సమయస్ఫూర్తి మరియు సామరస్యకంగా వ్యవహరించి కార్యక్రమాన్ని ఆపడం జరిగింది. అంతే కాకుండా రోడ్లపై కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి అనుమతి కోరిని పలువురికి అనుమతి నిరాకరించడం జరిగింది.

శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటలూ విధులు నిర్వహిస్తున్న పోలీసు శాఖపై ప్రచురించే ఇటువంటి వార్తలు సమాజ వాతావరణాన్ని మరియు ప్రజాజీవనాన్ని ప్రభావితం చేస్తాయి. ఒక విధమైన అభద్రతా భావంతో భయానికి గురై పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లే అస్కారం ఉందని గుర్తించాలి. కావున వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని, జరుగుతున్న పరిణామాలను పూర్తిగా విశ్లేషించి వార్తను ప్రచురించాలని కోరుతున్నాము.

పోలీస్ కమీషనర్

విజయవాడ నగరం

-- xx --